[illegible]

13603

ఓం

శ్రీయజ్ఞరామస్వామి చరణారవిందాయనమః

(శ్రీ)

రేచర్లపుర శ్రీరామశతకము.

ఇయ్యది

కంటూ అప్పలదాసుచే

రచియింపఁబడి

అప్పలదాసు గురువర్యులగు శ్రీయజ్ఞ రామా
ర్యులవారిచే పరిష్కరింపఁబడెను.

మొదటికూర్పు 4,000.

కాకినాడ:
శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1913.

వెల 2 అణాలు.

రిజిష్టర్డు కాపీరైటు.

64
9882

ఓం

శ్రీయజ్ఞరామసద్గురు చరణారవిందాయనమః

పీఠిక.

శ్రీ విజయనగర నివాసస్థులగు శ్రీ సేటూరి ఉశీర యాన్వయ శ్రీయల్లమాంబలకు ద్వితీయపుత్రుండనైన నేను మన్మథనామ సంవత్సరంబున కాకినాడ రేచర్లపేటలో జననమొంది భగవద్భక్తి కుటుంబాలుండనై యుండ నాయుష్యప్రవేశంబున శ్రీ మదఖండసచ్చిదానంద నిత్యనిర్మల సర్వసాక్షి స్వరూపాదిమాత్రి సిరావరణ కేవలపరబ్రహ్మ శివనారాయణాన్వయ స్వయం జ్యోతి స్వరూపులగు శ్రీ యజ్ఞ రామసద్గురు స్వాములవారి పాదాశ్రితుండనై యుక్తవయసు నితాంతంబున సాంఖ్యతారకామనస్క-పరిపూర్ణరాజయోగాది భావములయందు అనుభవిక బోధశాలినై నా 20వ సంవత్సరమున స్వానుభవబోధినియను గ్రంథము రచియించి ముద్రింపించితిని. అంత శ్రీసద్గురువులువారు సంతసించి యాశీర్వదించి నివసించు గ్రామంబున శ్రీరాములవారి మందిరము నిర్మించి శ్రీరాములవారికి అంకితముగా రేచర్లపుర శ్రీరామశతకమనుపేర పద్యములుగా రచియించుమని సెలవియ్యగా చేసి సిద్ధాంతము శిష్యులకు సులభముగా తయుని ఆశీర్వదించిరి. శ్రీసద్గురువులవారి ఆజ్ఞ శిరసావహించి వెంటనే ప్రయత్నించి నాశక్తి కొలది శ్రీరాములవారిని కట్టించి అందు శ్రీరామమూర్తిని ప్రతిష్ఠచేయించి రామశతకము రచియించితినిగాన పెద్దలగువారు తప్పులు ఒప్పులుగా సవరించి నన్ను మన్నించ ప్రార్థించుచున్నాను.

ఇట్లు సకలసజ్జన విధేయుడు, సేటూరి అప్పలదాసు.

తత్వం - రేగుప్తి - అటతాళము.

నమస్తే శ్రీయడ్లరామార్యా । శ్రీమత్పరంబ్రహ్మ
మిమున్మరామి గురురాయా । విమలముగు తత్పదములను హృ
త్కమలమధ్యమునందు జేర్చి । యేమరక భజియించి మొక్క
ద కామితార్థఫలప్రదాయా ॥ నమ ॥ ఆనందకరమానందరూ
పాయా సుప్రసన్నం । జ్ఞానమూర్తిం వేదాతీతాయా । అనం
తం అనాద్యభేద్యం అవ్యయం అనాఖ్యరూపం । జననమరణ
వినాశకర భవరోగవైద్యా మోక్షదాయక ॥ నమ ॥ నిత్యశు
ద్ధం నిరాభాసాయా సత్యస్వరూపం అఖండం అమలస్వరూపా
యా। నిత్యబోధం నిరాకారం నిర్వికల్పం నిష్క్రియం । అతు
లమాది మధ్యాంతరహితం సత్తుచిత్తానందతీతం ॥ నమ ॥ శివా
సాక్షాత్ అతిప్రసేత్రియా । భావాతీతం ద్విబాహుశ్చ హరిస్వ
రూపాయా । అవని అచతుర్వదను బ్రహ్మదివిజ సురగణపూ
జితాయా । రవిసహస్ర సమాన తేజా రక్షమాంతరణాగతా
యా ॥ నమ ॥ గురూణాం చరణారవిందం హం । స్మరా
మినిత్యం దర్శితం స్వాత్మానుఖానందం । ధరణిలో శ్రీకంటా
అప్పలదాసమాననిలయ పూజిత । చారుతర అచలస్వరూ
పం ఘోరదురిత విదూర శ్రీకర ॥ నమ ॥

గురువర్యులు, శ్రీయుక్త రామాచార్యులు.

శిష్యవరుఁడు, కంటా అప్పలదాసు.

ఓం

శ్రీ సద్గురవేనమః.

శేచర్లపుర శ్రీరామశతకము

(సీసపద్యములు.)

రఘువరపుత్ర శృంగారగుణగాత్ర త్రైలోక్యపావన ధన్యచరిత । పార్వతీపతిమిత్ర పండితగణస్తోత్ర శ్రీలక్ష్మినాయకా శ్రితపవిత్ర । కపటనాటకసూత్ర కమలసంభవనుతా కామితార్థప్రదా కామజనక । కలుషసంచయహరా కారుణ్యసాగరా సూర్యచంద్రనేత్ర సుందరాంగ । చలనగతుడను నీచెంత జేర మిగుల । దలచితిని వేగ రక్షించు దైవరాయ । ధరను శ్రీకంటా అప్పలదాసపోష । శరణు శ్రీరామ శేచర్ల పురనివాసా ॥ ౧ ॥

పక్షివాహనసీసపద్యముల్ నీమీద రచియించి వర్ణింతు రమ్యముగను । యతిగణ ప్రాసలక్షణము లెరుగనివాడ తర్కశాస్త్రములు నేర్చలేదు । శ్రీరామ నీనామ చింతనంబేగాని యితర సాధనయుక్తి యెరుగనయ్యా । నీదయాప్రాప్తికై నిలిచి వేడితి గాని నరులు మెప్పులకు నాశించనయ్యా । పద్మదళనేత్ర నీపాద భక్తుడైతి । పరమసుఖమిచ్చి రక్షించు భవ్యచరితా ॥ధరను॥ ౨

రాజాధిరాజువై రాజ్యమేలిన నేమి ఘోరరణమున దూరి బోరి తేమి । కాశీప్రయాగముల్ గలయదిరిగిన నేమి గోకోటిసంఘముల్ గూర్చితేమి । సకలవిద్యల నెల్ల సంగ్రహించిన నేమి చక్కగా పరీక్షలిచ్చి తేమి । అగ్రిజాతంబని అరసిబొంగిన నేమి జగతిలో బహుకీర్తి జెందితేమి । వసుధ సౌఖ్యములకు విర్రవీగినంత । జెందు నాపరము సద్గురుని జేరకున్న ॥ ధరను శ్రీ ॥ 3

మర్యాదదప్పక మహనీయవార్తల తారకమర్మంబుతరచి తరచి । పరమభాగవతుల పదసేవ జేయుచు సర్వశాస్త్రాంశములు సంగ్రహించి । శ్రీయడ్లరామార్య సద్గురుస్వాముల మదియందునుతియించి మమతలుడిగి । నిశ్చలమతిచేత నిజగురుమంత్రంబుగైకొని హరినిన్ను ఘనత జేసి । యితరమేమియు గోరక మెప్పుడునిన్ను । వేడుచుంటిని నామదిని వెతలుదీర్చు ॥ ధరను ॥ ర.

శ్రీరామనీనామశృంగారమాధుర్యమంత్రధ్యానము జేయు మానవుండు । భవభయంబులువీడి పావనుండై వెల్గు పాపిము క్తుడై పరము జెందు । సారెసారెకు జన్మ సాగరంబునబడడు సర్వసాక్షాత్కారసరణినుండు । యిలలోనుశిరులెన్ని యెలమిగల్గిన గాని యించుకైనను వాంఛ హెచ్చనియడు । పరులు తమవారలనునొక్క పగిది నెంచి । బ్రహ్మచింత యె వేరొండు భ్రాంతి బడడు ॥ ధరను ॥ ౫.

శిరులు మెండుగ గూర్చి చెలగువారైనను అంత్యమున నిర్ధనుండగుచు బోడే । రాజులలో రామరాజంతవారైన తుదకు రాజ్యం బెల్లదొలగిపోడే । బలయుతులకు నెల్ల బలపరాక్రముడైన అంత్యకాలమునందు అణగిపోడే । నవమన్మధునికంటె నతిసుంద

రుండైన మీదిమీనికురూపినైమమూలబడక ! సర్వమును మాయ యనిదెలసి సత్యముగను । భక్తితో నిన్ను భజియించ పరమసు ఖము ॥ ధరను ॥ ౬.

శ్రీలక్ష్మినాయకా క్షీరసాగరశయన ముల్లోకములకెల్ల మోక్షదాయా । భక్తవత్సలుడ భాస్కరకోటిసంకాశ నాగారి వాహన నాగశయన । నీవెనాదైవంబు నిశ్చయించితినయ్యా అన్యదైవంబులనాచరింప । నీసేవజేసెడి నిజదాసులను గూడి నిన్ను బొగడుచునుందు నిక్కముగను । అఖిలసుఖమిచ్చి నీవు నన్నాదరించి । పరమపదభాగ్యమిప్పించుపంకజాక్ష॥ ధరను॥౭.

నారాయణానీదు నామస్మరణమహిమ భవభయంబులనెల్ల బారదోలు । నారాయణానీదు నామస్మరణమహిమ దుష్టవ్యాధులకు దివ్యౌషధంబు । నారాయణానీదు నామస్మరణమహిమ భూతభేతాళములు బారవెగచు । నారాయణానీదు నామస్మరణమహిమ ముల్లోకములుకీర్తి మ్రోగజేయు । హరిహరీనీదు నామంబు అనుదినంబు । మదిసినుతియించువారికిమరిసుఖంబు॥ ధరను ॥౮

మేఘంబులును అగ్ని మెరుపులునీమాయ వాయువు వనము జీవులునుమాయ । నక్షత్రములురవి చంద్రులునీమాయ జలములు జలకీటకములుమాయ । కలిమిలేములుమాయ కామాదులునుమాయ జననమరణము మాయ జాతిమాయ । చదువులునీమాయ సంతోషములుమాయ సుఖదుఃఖములుసతులు సుతులుమాయ । అన్నిటినిజేయునీమాయ అఖిలమాయ । దెలియగారాదు యెంతటి దేవుడైన ॥ ధరను ॥ ౯॥

ఆదికాలమునుండి అవుతారములుయెన్ని తలిదండ్రులెంద
రోతనువులెన్నో । పుట్టిపెరిగినయట్టి పురములెన్నాయెన్నో పురు
షజాతులుయెన్నో పొలతులెన్నో । నరకమోక్షములెన్నో
నామంబులెన్నియో పొట్టనింపుటకుభోజనములెన్నో । బలు
రోగములబాధ పడుటయెన్నెన్నియో తినతిండిలేక తపించుటె
న్నో । యిన్నియును నిన్నుదెలియక యెత్తవలసె । చాలభయ
మాయెనికజన్మబాధమాన్పు ॥ధరను ॥ ౧౦॥

షోడశకలలచే వెలగుచంద్రునిగన్న రమణీయమై వెల్గురవిని
గన్న । వనములుగదలించు వాయువుగనుగొన్న అడవులదహిం
చెడి అగ్నిగన్న । వర్షధారలుగన్న వారాశిగన్నను సెలయే
రులనుగిరులు శిరులుగన్న । ఆకాశమునుగన్న అవనినిగనుగొ
న్న సర్వంబునీవని సంతసించు । వానిభాగ్యంబెభాగ్యంబు
వసుధలోన । మోక్షమరచేతిదైయుండు ముదముజెందు ॥ ధ ॥

శాశ్వతంబైహిక సంసారమనినమ్మి నీసేవచేయక నీచునైతి ।
కలగనిమేల్కాన్నగతినాయె యీజగజ్జాలమెల్లను జంతుకోటు
లెల్లా । యెక్కడిభాగ్యముల్ యెక్కడిసంపదల్ సంతనాటిగొల్ల
సర్వమాయె । కోటిసంపదతనకుకొల్లలుగానున్న నిమిషమయి
నను యముడునిలువనియడు । యింతఅన్యాయమీజన్మమనుచు
దెలసి । నిన్నెనమ్మితినన్నేలు నీరజాక్ష । ధరను ॥ ౧౨ ॥

భూములుబహుగోరి బూడిదైపోయిరి భూపాలనిన్ను భజియిం
చరైరి । ధనములుబహుగోరి దగ్ధమైపోయిరి దాశరథేనిన్ను
దలచరైరి । స్త్రీలనుబహుగోరి చిక్కులుబడిచెడిరి శ్రీహరీ
నిన్ను సేవించరైరి । సుతులనుబహుగోరి శోకమొందిరిగాని

గతినీవృయనుచు నిన్నాలువర్రెరి। పతితపావన నీపాదభక్తికోరి।
నిత్యులై యిహపరమందు నెగడినారు ॥ ధరను ॥ ౧౩॥

నిలుచునా యెట్టినిజసంపదల్ భువిలోను నిలుచునా కాయముల్ నీటిబుగ్గ। నిలుచునాభోగభాగ్యములు నాలయములు పశువులు సొమ్ములు పాడిపంట, నిలుచునావెూహపాశములు యౌనందముల్ నిలుచునాసతిసుతుల్ నీచపదవి। నిలుచునారథగజవాజ్యమాతురగముల్ నిలుచునా హేమంబునిష్కళంక। నిక్కమనినమ్మి నీమాయ దెలియలేక। చిక్కుదురు యముని చేతిలో శీఘ్రముగను ॥ ధరను ॥ ౧౪॥

కాయమేస్థిరమని కర్మబద్ధులగుచు నీమాయగనలేరు నీచమతులు। పరులనునిందించి పాపములకొడిగట్టి వేత్తలదూషించి వెర్రులగుచు। దైవంబులేదనుచు తర్కముల్ బల్కుచు తెలిసితెలియకవాల్గు తెన్నులగుచు, కష్టమొచ్చినయపుడు కన్నీరుదించుచు కమలనాభునిగానవైతిననుచు, యేడ్చి విలపించు వేళయింకెవరుదిక్కు। ముందెనీసేవజేసితే మోక్షమబ్బు ॥ ధ ॥

పురుషజన్మంబెత్తినందుకు భువిలోనునిన్ను బొగడనివాడు నీచతముడు। పనిబూనినీసేవ పఠనచేయనిమేను పెనుమ్రాకు యనుట సంశయములేదు। ఘనమయిన నీచిత్రపుకాశమెరుగని కనులు అంధునితోసమము అవనినాథా। కర్ణములుగలిగి నీ కథలువినకుండిన కఠినమయినకారుశిలలతోలలు। నిజముగా నీదుపదస్మరణనెరుగ జేసి। మనుజుడా రెండుపాదాల మహిషమయ్యా ॥ ధరను ॥ ౧౬॥

శ్రీరామభూపాలక్షితిని నరజన్మమై చెలగి హీనుల సేవ చేయుటాయె । గ్రిహముబట్టినవలె గృహకృత్యముల జిక్కి మహాపాతకములలో మునుగుటాయె । సత్యముల్ దోలగ అసత్యముల్ నవనీత పరమాన్నములకంటె బహురుచాయె । తప్పుసాక్ష్యంబులు ధాత్రిలో కుదురాయె నిజముబలికిన లోకనిందలాయె । భక్త మందారయిటువంటి భయముచేత । నిన్ను నమ్మితి నన్నేలు నిక్కముగను ॥ ధరను ॥ ౧౭॥

హరినామగానంబు ఆశతో జేసితే హరిషడ్వర్గముల్ అణగిపోవే । యినకులోత్తమ నిన్ను యేవేళ నుతియింప యిలను దారిద్ర్యముల్ విడచిపోవే । పరమాత్మ నిజమంత్రపఠన జేయుచునుంటె నిఖిలరోగములప్డె నెగిరిపోవె । వేదాంతవేద్య నీ వేడుకొన్నంతనె వేదనయాపదల్ వెడలిపోవె । తెలియలేకను మనుజులు తెలివిదప్పి । పాపకూపంబులంజిక్కబద్ధులైరి ॥ ధరను ॥

నారాయణాచ్యుతా నన్నేలు నన్నేలు కమలసంభవనుతా కావుకావు । భక్తవత్సల రామ భవరోగసంహార కృపజూడు కృపజూడు కోపమేల । పరమదయానిధే పాపసంహరణా పాలించు పాలించు పంతమేల । అక్షయాకరుణాకటాక్షవీక్షణాల చే రక్షించు రక్షించు రామచంద్రా । కుక్షిలోపల నీమీద కోర్కెబుట్టె । కక్షయేల నను నను బ్రోవక నకచేలా ॥ ధరను ॥ ౧౮॥

శరణాగతత్రాణ శ్యామలదేహంబు కనకకిరీట కౌస్తుభముతోడ । కర్ణకుండలములు కాంతులల్లాడగ పట్టుసువర్ణపచ్చడముతోడ । శంఖచక్రంబులు చెంగట శ్రీలక్ష్మి గరుడ నంతుడు గాలిసుతులతోడ । నారదతుంబురుల్ నానావిధవినోద నాట్యరాగాది

నాదములతోడ । వచ్చిప్రత్యక్షమైనిలచి వరమొలిచ్చి । నన్ను రక్షించుమీవేళ నాగశయన ॥ ధరను ॥ ౨౦॥

ధనకనకవస్తువాహన దానమిమ్మనుచు దండిగానినుమదిని దలచలేదు । భూములిమ్మనినిన్ను బోరివేడగలేదు గోవులిమ్మనుచునేగోరలేదు । గట్టిగానిక్కీర్తిగానంబుజేసినా ఘనతనొందించుమనిగొలువలేదు । ఘనసంపదలకునే గాసిజెందగలేదు యిహసుఖంబులయందు యిచ్ఛలేదు । అంత్యమున యముని చేతికి అంటకున్న । నిన్ను జేరెడిమార్గంబునిర్వహించు ॥ధరను॥ ౨౧॥

భానుకులవంశజా బాగైననీపాదభజనజేసెదనయ్య భక్తితోడ । చేపట్టిరక్షించు చెల్లదువిడనాడ నీబంటుబంటునునీరజాక్ష । గ్రహభయంబులనెల్ల గాల్చిభస్మముజేయు దురితజాలనుతెల్లద్రోలగొట్టు । నారాయణానన్ను నయముగారక్షించుపరమపావనమైన పదముజేర్చు । ఆదిలక్ష్మిశనీవాడనైతినయ్యా యింకనెడబాయలేను నావెతలుదీర్చు ॥ ధరను ॥ ౨౨॥

పక్షీంద్రవాహనా పంకజలోచనా పరమపావన నన్ను బ్రోవవయ్యా । నాజింహ్వయందున నయమైననీనామ నిజమంత్రధ్యానంబునిలుపవయ్యా । జననమరణంబులు జేరనీయ్యకవేగదాటించినీధరిని జేర్చవయ్యా । నేనుబీదుడననుచు నిన్ను జేరితి నిపుడునయముగానన్నంబు నడుపవయ్యా । మదనశతకోటితేజ సన్మందహాస । కరుణజూడుమి యీవేళకలుషహరణా॥ ధరను॥

సప్తసముద్రముల్ సరగునన్బాణజ్వాలంబుచే జంకుపరచినావు । రాక్షసబలములు రణమందుదెగటార్చి రాతినాతిగను రక్షించినావు । ఒక్క శరంబున వాలినివధియించి రవిపుత్రునకు

రాజ్యమిచ్చినావు । కావుకావుమటన్న కాకాసురునితప్పు కాచి
రక్షించిన ఘనుడవీవు । దలపనశక్యుడవునీవుధన్యచరిత । నన్ను
పోషించుకృపజూడు నాగశయన ॥ ధరను ॥ ౨౮॥

శ్రీహరిచరితముల్ చక్కగావినువాడు పరమసంతోషమున
బరగువాడు । విష్ణుగానంబందు వేడుకగలవాడుసాధుజనులకు
సత్కరించువాడు । హరికర్పణము జేసి అనుభవించెడివాడు అఖ
లంబుబ్రహ్మమని అమరువాడు, మదిలోను శ్రీరామమంత్రం
బుగనుహాడు ప్రాణికోటులసౌఖ్యపరచువాడు । పరమపుణ్యుండు
భక్తుండు పూజితుండు,అట్టివానికి మోక్షంబు అమరియుండు। ధ॥

నారాయణాచ్యుతా నరసింహగోవింద నళినీదళేక్షణా నాగ
శయన । సాగనుగాయిలలోను సుఖసౌఖ్యము లునిచ్చి అన్న
వస్త్రములిచ్చి ఆదరించి । శత్రుజాలంబెల్ల శీఘ్రంబెడాలగించి
భక్తిముక్తులనిచ్చిభయముదీర్చి । కామితార్థములెల్ల క్రమ
ముగాదయచేసి యూహయుబుద్ధియు యుక్తముగను । నిచ్చిర
క్షించు నీచాటుజొచ్చినాను । తడవుశాయకునాతండ్రి తాళ
జాల ॥ ధరను ॥ ౨౯.

శబరినీకేమిచ్చె చక్కనిఫలంబులు మోదంబుతో మోక్ష
మొసగినావు । కరిరాజునీకేమికట్నంబులిచ్చెనా కరుణతో ర
క్షించిగాచినావు । పాంచాలినీకేమిపైకంబులిచ్చెనా శీఘ్రంబె
ఘనచీరెలొసగినావు । యిదియేమిపాపమో యెంతవేడినగాని
నను బ్రోవరావేమినాగశయన । యింతకపటంబునీకేల యినకు
లేశా । సంతసంబొయెదా జూడ సత్యభామ ॥ ధరను ॥ ౩౦॥

ఆది నారాయణా అను కేంద్రిసన్ను తా సొగసైనగు మోము
జూపవయ్యా ధర్మమూ నాయందు దయమాలియున్నా వుకొంచ
పరుచుట మేల కోమలాంగ । బిలిచినంత నెవచ్చి ప్రియముతో
రక్షించు తడవు జాయకుమయ్య తోటకారి । కన్నతండ్రికియుం
త కరుణ లేకుండిన పరులెవ్వర య్యాదు పరమపురుషా । యెన్ని వి
ధములనిన్ను నే వేడుచుంటి వేరు జాయకు నాతండ్రి వేదవేద్యా॥ ధ

శ్రీరామ నీదేవి శిరులిచ్చుటకు పెద్ద సుతుడు దీర్ఘాయు
వుల్ సృష్టిపెద్ద । పరమాత్మ నీపుత్రి ప్రాణికోటులకెల్ల పావ
నంబుగ జేయ బరగ పెద్ద । గ్రహభయంబుల నెల్లగాల్చి భస్మ
ము జేయ హనుమంతుడనుబంటు అధిక పెద్ద । వైకుంఠవాసనీ
వన్నిటికిని పెద్ద శ్రేష్ఠులగాపాడ చాలశ్రద్ధ । గలిగి రక్షించు
శ్రీహరిగాదశ్రద్ధ । వేరెనాదిక్కులేదయ్య వేదవేద్య ॥ ధరను॥

రాకలుషము లెల్ల రయమున వెడలించు మాకవాటంబు
మై మరియు నిలుచు । శ్రీరామనామమే శిరులు సంపదలిచ్చు భవ
భయంబుల నెల్ల బారద్రోంచు । శమనునిదూతల శీఘ్రిం బెదో
లించు పరమపావనమైనపదము జేర్చు । నాయువు బలమును నా
నాటికిని హెచ్చుధైర్య సాహసములు ధాత్రినిచ్చు । శాశ్వతానంద
సౌఖ్య సంపదలు పచ్చు । రామనీనామమంత్రింబు రసికులకును ॥ ధ॥

యేమి శాశ్వతంబు యీమర్త్యకాయంబు యెప్పుడో విడిచే
ది యెరుగరాదు । కీలుయూడినబొమ్మ క్రిందబడుచందాన
మళ్లి లేవదుగదా మట్టిపాలు । తొల్లిజేసినయట్టి దోషములను
జిక్కి కంది కుంది శ్రమల జెందిలెంది । యెనుబదినాల్గు లక్షల

యోనులంబుట్టి యేసారి నేసారి వెతలుజెందు । యిట్టికష్టంబుల కుయోర్వలేకనిన్నె । భజనజేసెద సర్వదాభక్తితోడ ॥ధరను॥

అసురకోట్లనుజంప హనుమంతుశక్యమా నీమహాత్మ్యముచేత నెగడెగాని । ఘనసముద్రముగట్ట కపులకు శక్యమా నీబాణమహిమచే నిలచెగాని । జొరబడునేలంక జలజసంభవుడైన పరమాత్మ నీపరాక్రమముగాని । రావణువధియించి రణమున నిలువంగ శ్రీరామనీసాహసంబెగాని । తేటగానీదుమహిమలు దెలియలేని । నరులకబ్బునె మోక్షంబు నళిననేత్ర ॥ ధరను ॥

మేలైన నవరత్న మేటి కిరీటంబుమెరయు నినుగని మోదమొందుటెపుడో । వక్షస్థలంబున వజ్రపతకంబులు వరుసలల్లాడ నీవచ్చుటెపుడో । కరముల శంఖచక్రములు తేజరిల్లుకరువు దీరగనిన్నుగనుటెపుడో । శిరినాయకానన్ను శీఘ్రంబెరక్షించిపరమభాగ్యములిచ్చిబ్రోచుటెపుడో । ముద్దుగుల్కుచునీతోటిముచ్చటించి । మేరలేనట్టిసంతోషమొందుటెపుడో ॥ధరను॥

నారాయణా నాదు నుతులను యాలించు స్థిరముగానీసేవ తెరపుజూపు । పరమాత్మనీవునా భయములు వెడలించు కరుణతో పోషించు కామజనక । ప్రతిలోకమందునాపాటి పాపాత్ముడు పరికింప మరిలేడు పరమపురుష । వేల్పులందు పరమ వరములిచ్చుటకునీవంటిదైవములేడు వేదవేద్యా । సకలసౌభాగ్యసౌఖ్యసంపదలునీవేకల్మషంబులుమెడబాపుకర్తవీవె॥ధర॥

నీలమేఘశ్యామ నీకు వందనమంటి దనుజసంహార దయజూడుమంటి । సురవరార్చితనీకు శరణు శరణనియంటి పద్మలోచన పాహిపాహియంటి । దశరథసుతనీదు దర్శనమిమ్మంటి

పశుపతినుత పట్టుపట్టియుంటి । నీవరకుకుడనాదిక్కు నీవేయం
టి మాధవాచ్యుత మమత దీర్చుమంటి । నిక్కముగనన్ను
రక్షించి నేలకున్న । వాసిగలపేరు కీర్తి నీకుగాదా ॥ ధర ॥

శ్రీరామ నీదివ్య సుందరమెన్నగా మారసురామలకైన నల
వియగునె । నీపరిభావముధైర్య నిజశౌర్యమెన్నగా సహస్రముఖ
ములుగలస్వామికశమా । నీదు సుశీలంబు నిరతంబు గొనియాడ నల
ల్పమతులము మాకు లలవియగునె । నీనామమహిమిట్టిదని నిరూ
పించుట వేయికన్నులుగల వేల్పునకశమా । కోటిసూర్య ప్రకా
శమైన మోము మరమింపు । నగుమొగంబిటుజూపు వరానాగశయన ॥ ధ

వైకుంఠవాసనిన్ వినుతిజేసినయట్టి ప్రహ్లాదు డధికప్రఖ్యాతి
జెందె । శ్రీరామ నీదివ్య శరణు జొచ్చినయట్టి రావణానుజుడు
రాజ్యంబు జెందె । భక్తితో మీపాదపద్మముల బూజించి వాయు
నందనుడు బహువాసికెక్కె । కపుదీనుడైన కుచేలుడు మిమ్ము కాం
క్షించిబహుభాగ్యసంపదల్ బడయనెచ్చె । నెమ్మితో మిమ్ము గొ
లిచినవారలెల్ల । యిష్టపదవులు జెందరా యింపు వదన ॥ ధ॥ ౩౭

నిశ్చలమతిచేత నినుభజియించితె చాలు పాడిగోవులు కో
టి పంచనేల । కర్ణములకు నీకథలు వింటే చాలు పెద్దపోగులు
జొళ్ళుబెట్టనేలా । నోరు నెన్నగ నిన్ను నెరిగి పిలిచితె చాలు
మాధుర్యభక్షణ మమత లేలా । కరములు నీపూజ గావించుటే
చాలు దొరకొని కడియాలు దొడగనేల । అల్పసుఖములకా
సించి యవనిజనులు । శాశ్వతానందపదవిని జేరలేరు ॥ ధరను ॥

రామనామముకన్న రసనంతమే లేదు పూజసేయుడీ విూగు
ణ్యులార । నారాయణాయనుచు నమ్మి స్మరియించుడీ చేర

పు కర్మములఁ సాధులార । మదిలోను గోవింద మాధవాయని యనుడిదుఃఖాపదలు దొలఁగు ధన్యులార । వాంఛతో వైకుంఠవాసుని బొగడుడీ అఖిలసంపదలిచ్చు నయ్యలార । దలచి సేవించు వారికి వైవమితము శిరులు దయచేసి రక్షించు శీఘ్రముగను ॥ ధ॥ ౧౯.

ఆకాశమును భూమి అగ్ని వాయువు జలము నేక చక్రంబుగా యేలువాడ । రవిచంద్రతారలు రమణీయముగ నీదు మహిమ చేదీప్తి మన్నించువాడ । సిద్ధసాధులమునుల నొద్యంబుగానేలి చిద్విలాసమున శిరులిచ్చువాడ । దేవాదిదేవని దిక్కుగోరినయట్టి దేవతలను దరికి జేర్చువాడ । సర్వమునకును సముడవై సాకువాడ । నన్ను రక్షించు నాతండ్రి నల్లవాడ ॥ ధరను॥

పాలవారధిశేష పాన్పుపై పవళించి మురచినిద్రిస్తివా మదనజనక । పిలిచిన పలుకవు ఎంతమాయుదీనీకు ఊలుకు జేసితి వేల ఉమారమణుత । నీదాసులగువార్ని నిస్సార పెట్టితే నవ్వరా నరులెల్ల నళిననేత్ర । బ్రహ్మంబు నీవని బ్రస్తుతించెడివార్కి యిష్టముగా సత్కీర్తులిచ్చుటరుద । మేలుమేలాయె నీమేలుగోరియున్న బాలిజెందించ న్యాయమా జక్రపాణి ॥ ధరను ॥ ౨౦.

గోవింద సర్వేశ గోపాలమాధవా నాయెదుట నిలువవే నల్లనయ్యా । మంచిమాటలచేత మన్నించి బిలిచితే కొంచమయిన నుమనసు కరుగదయ్యా । ధర్మమాని నెంతో దయశాలివను కొంటిదాసుని యెడప్రేమదలచవయ్యా । కరముల శంఖచక్రములను ధరియించి దీనులరక్షించు దొరవటయ్యా । భక్తితో మత నీపాదభజన జేసి । ప్రబ్బుకొనహృదయమున నిల్పివేసు ॥ ధ॥ ౨౧

కేశవానీదాస కోటిలోపల జేరి అమచున్న దేదినము అఖిల సుఖము। జపమాలద్రిప్పిన్ జపియించినను జాలు జయమును కీర్తియు జగతికల్గు। కిరణములతఁ బూర వఘనవాదములనిన్ను వినుతిజేసినగల్గు యిందఱిదవి। నారాయణానిన్ను నమ్మిభజియించితే కోర్కెలీడేరును కొదువలేదు। సకలశుభములు సమకూర్చు స్వామివీవె। బ్రిస్తుతించితినన్నేలుబ్రహ్మజనక ॥ధరను॥

నాయిల్లు నాందవి నాధనంబనుచును నాంశుభృత్యులు నావనములు। నాభూమి నాగిరుల్ నాపల్లెకీలని నాతురగములును నారథములనుచు। బలుకంగనీభూమిబలుచనకోటులు నాలోనెహతమని నవ్వుచుండు। యీతుచ్ఛసాంబ్రాజ్య మీభోగభాగ్యముల్ యివియెల్లనిలుచునా వెర్రిగాక। తెలియగాలేరుమనుజులు తెలివిదప్పి। మాయ మమకారవార్ధిలో మగ్నులైరి॥ ధ॥

ఆదినారాయణా అమరేంద్రవందితా ...గిరిధరామదనజనక। రావణసంహార రమణీయగుణహార ...రాజీవలోచన రామచంద్ర।• కాశీప్రయాగముల్ గలయాదిరుగగ ...సముఖ్యనదులలో నమునుగలేదు। నిన్నుదలచినచోట నిజమయిన కాశియు గంగాప్రయాగముల్ గలనటంచు। మున్నుమిమునుగోరిముక్తులైనట్టివారి। వార్తవిని యనుసరించితి వాంఛదీర్చు॥ ధరను॥ రాగి.

వేదాంతవేద్యముల్ వెదకిచూచినగాని నీచరిత్రలుగదాని గమవంద్యా। పిపీలకాది యాబ్రహ్మపర్యంతంబు నీమహిమలే గదా నెగడియుండు। సర్వభూతములందు సాక్షిమాత్రుడవగుచు నిర్వహింతువుగదా నిశ్చయముగ। గిరులు వనములును సాగ

తములు ప్రపంచంబునీయాజ్ఞ చేగదా నిలచియుండు। సర్వమయుడవుసర్వకారణుడవీవే సర్వసాక్షి విశరణంటిసరసిజాక్ష॥ ధ॥ ౨౮

నారాయణా నేనునవమాసములుతల్లిమలమూత్రములలోన మునిగియుంటి। అవనిపైబడి బాల్యవస్థలోకొన్నాళ్ళు పొత్తిళ్ళలోపల బొర్లుచుంటి। ఆటపాటలచేత అల్లాడికొన్నాళ్లు వేడుకచేనేను వెర్రినయితి। యవ్వనమదాంధత్వ యవస్థలోపరస్త్రీల వలబడికొన్నాళ్ళు వాసిచెడితి। వృద్ధుడయినను నినుగొలువ యెరుకలేక। పాపినై చెడితి నికబ్రోవు పరమపురుష ॥ ధ ॥

తల్లివైనను దాత తండ్రివైనను నీవెగురుడు పరాత్పరుడు గురుతునీవె। కలిమియైనను చెలిమి కులముయైననునీవె బలిమి ఐశ్వర్యంబు ప్రభువునీవే। సకల వైభవములు సౌభాగ్యపదవులు సర్వదానందసమవర్తినీవె। కామితార్థములిచ్చి కాపాడి రక్షించు నీసేవకునిజేయ నేర్పునీవే। పరమకల్యాణమూర్తిప్రబ్రహ్మనీవె। నన్నుదరిజేర్చి పోషించునాథుడీవె ॥ ధరను ॥

నావంటి దీనుల నయముగారక్షించి సేవకునిజేయ శ్రేష్ఠుడవు నీవే। నలుపురలో నన్ను నగుబాటుగాకున్న పేరురప్పించేటి పెద్దనీవే। సకలవిద్యలయందు సద్గుణంబులయందు ఘనముగా కృపజూడ ఘనుడవీవే। మాయప్రపంచిక మమతలు దీర్చియుపాయకసన్నేలుప్రభువునీవే। కోర్కెలన్నియుచేకూర్చి కొదువదీర్చు। పతితపావననామపట్టాభిరామా ॥ధరను॥ ౨౯॥

నాతండ్రి శ్రీరామ నలువనుగన్నయ్య నీకన్నదైవంబు నెందుగాన। నాపాలగురుడవై నేజేయుతప్పులు కాచిరక్షించుమీ కమలనాభా। నాతోడనీడవై నవ్వుచు నేవేళ ముచ్చటలాడు

మీ మోహనాంగ । నాయింటివేల్పువై నాజంటభాయక సా
కిరక్షించుమిా సంతసమున । కృపకుపాత్రునిగా జేసుకొనుము
దేవా । నిన్ను సేవించుచుందును సన్నుతాంగ॥ ధరను॥ ౧౦॥

శ్రీలక్ష్మినాతల్లిశిరులిచ్చిరక్షించు భాగ్యంబుకై బ్రియత్నిం
చనేల । శ్రీరాము జేతండ్రిచేపట్టిరక్షించుమోక్షంబుకొరకుమో
దించనేల । గ్రిహములువెడలించుఘనుడుఅంజనిసుతుడు। బాంధు
వైయుండంగ భయమికేల।దుర్గుణంబులుదుంచు సద్గురువుగలు
గగా పాపముల్ చేరునని భ్రిమయనేల । చుట్టాప్రిక్కలనన్ను
రక్షించుకొరకు । యిష్టబాంధవుల్ గలుగ నాకేమికొదువ ॥ధ॥

శ్రీరామ నీనామ చింతనామృతపాన మాధుర్యమున మే
ను మరచువాడు । నీపాదకమలముల్ నిష్టతో బూజించి నిశ్చ
లచిత్తుడై నిలుచువాడు । యిలలోను భాగ్యముల్ యెన్నిగల్గి
నగాని స్వప్నమనియెంచెడి సత్యవ్రితుడు । పుడమిని సొగసైన
పరస్త్రీల గనుగొన్న మాతృభావము జేసి మరలువాడు । ఖేద
మోదములును లేని సాధువరుడు । నిమిష మాత్రింబులో జేరు
నీపదంబు ॥ ధరను ॥ ౧౨.

అద్దంబుగ్రుడ్డికి అగుపడకయున్నట్లు చెవిటిముందరను శం
ఖూదినట్లు । కోతికిజల్తారు కుల్లాయి యిడినట్లు చెనటికి వేదం
బు జెప్పినట్లు । పణ్యస్త్రీలకును పతిభక్తి చెప్పినయట్లు విటుల
కు వరశీల మన్నయట్లు । బూడిదలోనేయి బోసిదాచినయట్లు
గుణహీనునితో చెలిమిగూడినట్లు । మందమతులకు నీమహా
మంత్రిమొసగ । వాంఛచేతురా వ్యర్థముగ జెరుచుగాని ॥ ధ॥

కొండలైదుఃఖములు గొట్టుచుండునుగాక చిరుతలై చింతలు గ్రి
ల్చుగాక । వార్ధులై శోకముల్ వచ్చిముంచునుగాక రేచులై తాప
ముల్ రేగుగాక పాములై బాధలు పెనచిపీకును గాక ఆపదల్
పిడుగులైఅంటుగాక । అగ్నిదైరోగముల్ యలరిగాల్చునుగాక
సింహమై మృత్యువు చంపుగాక । భక్తిచేనిన్ను గొలచిన భాగ
వతుడు । అదరబెదరక ఆనందమొందుచుండు ॥ ధరను॥ ౫౨॥

పుడమిలో తలిదండ్రి ప్రియమైన బాంధవుల్ సఖులుసోదరు
లెల్లచాలయున్న । భార్యబిడ్డలుయున్న భాగ్యమధికంబున్న పా
డిగోవులుపంట భూములున్న । కడుధీరుడై యముడు గదసిప్రాణ
ము దీయవలదనివాదించువారు లేరు । పుడమినితాజేయుపుణ్యపా
పముగదాదగిలిసాక్ష్యంబిచ్చు దప్పకున్న । వెర్రిపెక్కులుబ్రమ
లన్నివిడిచిపెట్టి । పక్షివాహన నినుగన్న పరమసుఖము ॥ధరను॥

మహినివెలిగించెడి మార్తాండునైనను మేఘంబులొకవేళమ
రుగుపరుచు । తాండ్రపతాండమై దనరుచుండెడి వార్ధిబడబాగ్ని
నొకవేళభగ్నమగును ।దరువులు గిరులెల్ల దనపైనిమోచిన ధర
ణియొకప్పుడు దల్లడిల్లు । జీవులకెల్లను జీవమిచ్చెడిగాలిఆగిననొక
వేళఆగగాని। పరమభక్తుండగుయోగి యిహపరములందు।యెందు
నను కొరతలేక తానలుగుచుండు ॥ ధరను ॥ ౫౩.

బ్రహ్మాండములునిండి బరగుచుండెడినిన్ను ఆలయంబున
నుంచు నధముడెవడు । నామములకందని నానందమయునీకు ద
గునామ మిడియెడి ధన్యుడెవడు । యప్రమేయములేని అప్ర
మేయుడనీకు కర్తవని జెప్పెడి ఘనుండెవడు । సర్వాత్మలం

డున సాక్షివై నెలకొన్న సాక్షిగా నిను జూడ జాలునెవడు యోగివర్యులు నిన్నెరుగవలయుగాని అన్యులకు దెలియ శక్యమే అమరవినుతా ॥ ధరను ॥ ౫౭॥

నీభక్తవరులంత నిన్ను బొగడగ జూచి తోషానందంబు లేనివాడు । సత్యవంతులు నీదు సత్కథల్ బొగడంగ నెడ చెవుల బెట్టని పాపగతుడు । పరమాత్మ నీదివ్య పాదారవిందముల్ బూజింపలేని పురుషాధముండు । పెద్దల దూషించి పెంకెల భూషించు నర్థుల హింసించు అల్పజనుడు । ఘోరవాది మహానరకమందు జిక్కి । తుదకు నిను దెలియనైతినని దుఃఖమొందు ॥ ధరను ॥ ౫౮॥

యవనిలో నాయుష్యమున్న పర్యంతంబు నీభజన జేసెదనని గమనందు । అంత్యకాలమునందు ఆ యమభటులు నిన్ను బిలువ మనామదికిబుట్టదము । పైత్యశ్లేష్మాదులు పైగ్రమ్మి దేహంబువశికి చీకటిగప్పి వాసిదప్పి । శ్రీరామ శ్రీరామ శ్రీరామయన లేక భార్యపుత్రులు కాంచి ఘోషసెడి । అప్పుడా బాధచే అయ్యో సన్యాసము మమ్ము । బిలువజాలను నాతండ్రి బిలుతునిపుడే ॥ధ॥ ౫౯

యెన్నివిద్యలు నేర్చి నన్నెక్కసగాని పొట్టకూటికై గడా పాటుపడుట । అధికారములు మొందు అవసి జేసినగాని నాశనంబేగిదా సంయము లేదు । ముక్తి జెందే సమయాలంబు దెలియక చిత్తంబుకై పెక్కువెతలు జెంది పసులకు ధర్మంబు ఒకకాసు యిడలేక ఘనపిశాచము భంగి దగిలి కాచి । తుదకు రచ్చల దొంగలపాలు జేసి । హరి నిగన లేక యెను బాధలొందుచుండు ॥ధ॥ ౬౦

రామనామామృతరసముపానము జేసి వ్యాసవాల్మీకులుం వినుతికెక్కె । రామనామామృతరసముపానము జేసి శుకశౌనకా

దులుసుఖము నొందె। రామనామామృత రసము పానము జేసి గ జరాజయానందఘనత జెందె రామనామామృతరసము పానము జేసిపవమానసుతుడు ప్రఖ్యాతి జెందె। రామనీనామ అమృతసా రంబుగోలి। నిర్మలానంద సంపదల నెగడినారు ॥ ధ ॥ ౬౧॥

శ్రీరామయనినిన్ను చిత్తంబునందున సేవించువారికి జెం దుశిరులు। మరచిమరువకనైన మాటలచేనైన ప్రీతినైన ప్రాణ భీతినైన వేడుకచేనైన వేసారియైనను రమణిగూడుకనైన రా త్రినైన చిలుకనుపెంచైన చెలిమిచేనైనను నిజగురుపదధ్యాన నిష్టనైన। దలచి సేవించువారికిదైవమీవు। పూర్వసంచితములు బాపుపుణ్యపురుష ॥ ధరను ॥ ౬౨॥

రామగోవింద శ్రీరమణీయగుణహార రాజీవలోచనరఘుకులేం ద్ర। నావంటిదాసులు న్యాయముగానీవద్ద కోటిసంఖ్యలుగలరు కొ మనలేదు। వక్షస్థలంబునవరలక్ష్మివాసంబు బ్రహ్మరుద్రులునీకు బాంధులమరె। దంష్ట్రైనచుట్టముల్ దగిలినీకుండంగ ధరలోను నేజే యుదాస్యమెంత। నిప్పుడియోజకుడని నన్ను రోయతగదు। కరు ణజూడుమి నాయందుకష్టమునక ॥ ధరను ॥ ౬౩॥

ధరనీచగతులందుదగిలజన్మించినా ద్రోహియైనమిగులదొం గయైన। అనుగవచ్చినయతిథి కన్నుమిడుగకయున్న తల్లిదండ్రు లద్దిట్టు తనయుడైన। దేవాగ్రహారముల్ దీయుదుష్టుండైన పర స్త్రీలబొందెడి భ్రష్టుడైన సభలోను తప్పుసాక్ష్యము బల్కువా డైనపాణులహింసించు పాపియైన। తుదకుహరినిన్ను దలచినదొ లగుభవము। పరమపదప్రాప్తిసిద్ధించు భవ్యచరిత ॥ ధరను॥ ౬౪

సర్వేశనీపాద స్మరణజేసి తెచాలు సకలశాస్త్రములెల్ల చదివి

వినట్లు । దానమియ్యంగ నద్దనకయుంటుచాలు కాశిప్రియాగము లోనికన్న యట్లు । ఒకరిసొమ్ముకు దోసిలొగ్గకుండుటుచాలు ప్రియములో నతి ప్రియములే బెట్టినట్లు । సత్యంబువిడువక సంచరించుటచాలు నిజముగా క్రతువులు సరపినట్లు । దుష్టగుణములు శీఘ్రం బెడలగ జేసి యిట్టి దైవంబుసేవనుచు వెదుకవలయు ॥ ధ॥ ౬౫॥

శేషశయనదివ్యకౌస్తుభాలంకార సురవరమునివినుతసుందరాంగ । భక్తవత్సల మహాభండన రిపుభీమ మకరకుండల లసన్మందహాస । మణిగణాన్విత హేమ మకుటాభరణచారు కాంచనాంబరదివ్య ఘనకిరీట । పార్వతీపతిమిత్ర పరమసన్నుతిపాత్ర సూర్యచంద్రనేత్ర సింధుశయన । శ్రీమహాలక్ష్మినాయకా శ్రితపవిత్ర । శరణుశరణార్థి నన్నేలు శౌర్యములాంగ ॥ ధరను ॥ ౬౬॥

మదిలో మునీశ్వరుకు మహిమలువర్ణించి స్మరియించ నారదమౌనిగాను । తండ్రితో బోరాడి దండిగానినుగొలువ ప్రహ్లాదుడనుగాను బ్రహ్మజనక । పట్టుగానీపాద పద్మములు పూజింప పవనతనయునిగాను పరమపురుషా । శరణని నిన్ను నే చేరిభజియించను విభీషణునిగాను విమలచరితా । పాపగతుడను నీ ప్రాపుగోరినాను । తప్పులెన్నకు నన్నేలు దంతివరదా ॥ ధ ॥ ౬౭॥

దుష్టజనులునన్ను దూలనాడిననేమి పాపాత్ముడని పేరుపెట్టితేమి । కపటద్రోహులునన్ను కల్లలాడిననేమి మందమతియని నిందమోపితేమి । నలువురునను జూచి నవ్వులాడిననేమి కులహీనుడనకొరతలాడితేమి । దారిద్ర్యుడనినన్ను దరిమివేసిననేమి కోపంబుచేతిట్టి కొట్టితేమి । కామధేనువువలెనీవుగలిగియుండ । యిలనుదుష్టులపొందేల యిందునదన ॥ ధరను ॥ ౬౮ ॥

నిజముగా నీమాయ నిటలాక్షుడెరుగడు కననేర్తురే కితరములు కమలాసనుడు। జగములు బుట్టింప జయమున పోషింప కామితార్థములివ్వ కర్తవీవె। చేపట్టి రక్షింపు సేవకునిగా జేయు దురితముల్ పెకలించు దుఃఖముడుపు। దంతినేలినరీతి దయజూచి కాపాడు సంతోషముల్ గూర్చు సార్వభౌమా। శ్రీరమానాథ నీచాటు జొచ్చినాను। యిహపరంబుల సుఖమిచ్చి యేలుకొనుము ॥ధ॥

సంతోషముల వేళ సభను గెల్చెడి వేళ బంధులు తన్ను బాధించు వేళ। దారినడచు వేళ దొంగలడ్డిన వేళ క్రిములు గల్గిన వేళ శాంతి వేళ। యుద్ధరంగము వేళ యుద్యోగముల వేళ పలురోగముల బాధపడెడు వేళ। దుస్స్వప్నముల వేళ దుఃఖముండెడు వేళ గ్రహములు బట్టిన వేళ కష్టివేళ। శ్రీరమాధవ నీనామస్మరణ యెప్పుడే జేసినంతనే శాంతించు చెడుగులెల్ల ॥ధరను॥ ౨౦॥

యోగదండము బూని యొడలెల్ల నిండ విభూది దాల్చినంత ముక్తి దిగిరాదు। భుజములు గాల్చుక బోడితలలైనను నాతిబ్రిష్టులకు దానముక్తి రాదు। తిరుమణి శెహోముల తీర్చి ధరించిన మాలలుడుగక ముక్తి అంటబోదు। వేదాంతులమనుయని విర్రవీగినగాని అహములుడుగక ముక్తి అంటబడదు। సద్గురుని కరుణవడసి నీస్మరణ జేసి అతుల వైకుంఠ సామ్రాజ్యమందవచ్చు ॥ధ॥ ౨౧॥

శ్రీరామ శ్రీరామ శ్రీరామయని నిన్ను చింతింతు నాయ భాగ్యకి కొలది। యిహపర సుఖమిచ్చు యిష్టదైవము నీవె యమ బాధహరుస్వామి నీవె। దారిద్ర్యకర్మముల్ దలజూపకుండంగి బరిమివేయును మాకు ధాతవీవె। అఖిల వేదంబులు ఆనంద

మాలునీకై భవభయంబులుద్రుంగను భాగ్యమీవే ; పరమసాధన
మొనగూర్చుమీ భవ్యునైనన్ను రక్షించి పోషించిన ఘనుడీవే ॥ ధ

నళినపత్రమునందు నీరంటకున్నట్లు పాపసంఘములన్ని బట్ట
నియకు । పంకంబు కుమ్మరిపురుగునంటనియట్లు దుర్గుణంబులనె
ల్లదూలగొట్టు । గచ్చకాయను దూలిగదియకుండినయట్లువాసన
త్రియభ్రాంతి వదలగొట్టు చింతపండునుగులక చేరకుండినయట్లు
అరిషడ్వర్గముల్ అంటనియకు । చల్లలో వెన్న చేర్చిన గలియనట్లు
మాయసంసారమునభ్రాంతి మరలనియకు ॥ ధరను ॥ ౨౩॥

అమరేంద్రసుతునకు ఆత్మతత్వము దెల్పి పవనసుతునతిప్రే
మ నేలినట్లు అర్కతనయునైపై ఆదరిమయున్నట్లు రావణాను
జురాజు జేసినట్లు । పాంచాలికవమానభంగముడిపినయట్లు । గో
పికలకు కూర్మిజూపినట్లు । వసిష్ఠమునివాంఛ నెలినయట్లు గజ
రాజు మొరవినిగాచినట్లు । నాకునిత్యసౌభాగ్యమిమ్ము సమునివినుతభ
క్తజనహృదయనిలయ శ్రీనరమాపురవాస ॥ శే ॥ ౨౪ ॥

సకలవిద్యలునేర్చి సభను గెలువగవచ్చు వేమకోటిమహి
క్కసట్టవచ్చు । అవనిలోగలయాత్రలన్ని దిరుగగవచ్చు జగతీపరి
పాలన జేయవచ్చు । ధనము లక్షలకొలది దానమీయగవచ్చు
కొండలైనపిండిగొట్టవచ్చు । రాజభవనమందు రమణినిదేవ
చ్చు మరణవ్యాధులుకొన్ని మాన్పవచ్చు । దేవగంధర్వ కిన్నర
దిక్పతులకు । నిన్ను సేవించతరమానె నీరజాక్షా ॥ ధరను॥ ౨౫

మందరగిరిధరా మానితసాకార మహనీయచరిత మార్తాం
డతేజ । వైకుంఠపురవాస వరలక్ష్మినాయకా కరిరాజరక్షకా
కామజనక । పాండవపోషణా పాపవిమోచనా పవనభుగ్వరశా

యి పరమపురుషా। నారదసన్నుతా నరసింహరూపకా కారుణ్య
సాగరాకనకచేలా। దేవదేవాదిదేవ సురా దీనపోషా। గావవే
వేగయీవేళ గరుడగమన ॥ ధరను ॥ ౨౬॥

జయభక్తమందార జానకీపతిరామ మహినినరజన్మమెత్తిన
దిమొదలు। ఒకరిసొమ్ముకు దోసిలొగ్గియుంటినిగాని చేపట్టిదా
నంబుచేయనైతి। నీదాసులనుజూచి నిందలాడితిగాని ముదము
తో చెయ్యెత్తి మ్రొక్కనైతి। దుష్టవాక్కులపరుల దూలనాడి
తిగాని మృదువాక్యముల ముచ్చటించనైతి। అఖిలలోకేశ నేని
ట్టిఅల్పమతిని। కాచిరక్షించవలెనన్నుకమలనాభా ॥ ధ ॥ ౨౭॥

పరకాంతలనుజూచి భ్రమలుజెందగనేల పరమపావనబ్రహ్మ
పదవిగనుడి। పరధనంబులుజూచి పరుగులెత్తగనేల స్థిరముగా
హరిభజన చేయరండి। ఆశలోజిక్కిఅన్యాయమాడగనేల
నిత్యమా యీతనువు నీచమండి। మలమూత్ర దుర్గంధ
మాంసంబుశల్యముల్ చీమురక్తములచే చివుకుచుండె। సతము
నుచు పరులహింసించి శిసులుగూర్చి గోచమాత్రంబు కడపడ
కొంచబోడు ॥ ధరను ॥ ౨౮॥

నీపాదపద్మముల్ నిష్ఠతో బూజించి మోదంబుతో దుతమ్రొ
క్కదేని। నీనామమాధుర్య నిఖరవర్ణంబులు పలుమారునాలు
కంబలుకదేని। నీకథాశ్రవణంబు నిరతంబు కర్ణములయాలించి
యానందమొందదేనినిఖిలకృత్యంబులునీకుప్రియంబుగాచేయుం
చికామముల్ చెందదేని। నిన్ను జేరంగలేడెంతనిరతుడైన। పర
మయోగీంద్ర పావనభవవినాశా ॥ ధరను ॥ ౨౯ ॥

పతి లేనిచక్కని సతివిలాసం బేల పరిమళంబు లేనిపుష్ప మేల। పలుకుపక్షి లేని పంజరంబది యేల కలువలు లేనియా కొలను యేల చంద్రుండు లేని నక్షత్రమండల మేల రవి లేనిదివసంపురమ్య మేల। సాధుపండితకవులుండనిసభ యేల రాజు లేనటువంటిరాజ్య మేల। హరిస్మరణ లేని హీనులపాట లేల। అంధునికి నేత్రములు పెద్ద వైన యేల ॥ ధరను ॥ ౮౦ ॥

మద్యపానులతోడ మాటలాడినరోత మర్యాద లేని విద్యాం బురోత। గురి లేనిశిష్యులగూర్చియుంచినరోత పరుల కపకారియై బరగరోత। మాతృపితా గురులమాటదప్పినరోత బలునీచము లునోటబలుకరోత, తనకు తెలివి లేని తర్కమాడినరోత తుచ్ఛుల స్నేహంబుదూరరోత। పరమగురుపాద మెరుగని బ్రతుకురోత ఘనులనిందించు వెదవలుగలుగరోత ॥ ధరను ॥ ౮౧॥

వెదురుబద్దలు వేసియెన్నాళ్ళుగట్టినా కుక్కతోకవంకకుదుర బోదు। మధుర మైనట్టి పానక మేసి పెంచినా తాచుపాముకు విషముదొలగిపోదు। యెలుగుబంటిరోలు యెన్నాళ్ళు పుటికినా కపిలవర్ణ మై తెలుపుకాంతి రాదు। మంచిమాటల చేతమన్నించి జెప్పినా గుణహీనులకుబుద్ధికుదురబోదు। పరమద్రోహుల నీభక్తి కొరకునిల్ప। పతన జేతు రాభగ్న మాగ జెరుచుగాక ॥ ధ॥ ౮౨

హీనపుదుర్జాతి కేమిబోధించినా చెవిబెట్టదవి చెడనాడుగాని నిన్ను బాగడినచోట నిలువ లేకను వ్యసనపడుచుండునాపాపగతుడు శుంఠ। మదముమాత్సర్యకామాదిక్రోధము మోహలోభగుణంబులలోనజిక్కి। పాలుబోసి పెంచ పరగమాసిసిచోట్ల విషము

మూ నిషిధము వెర్రిజనులు । అంత్యమున యెగుడి నన్ని ధనమున
రించి ఘోరనరకాగ్నికీలల గాలుచుండు ॥ ధరను ॥ ౮౩॥

కనకాదిసమమైన కలిమిగల్గినగాని కూర్చుదామనియుండు కుటిలులకును । వాసవునిసమమైనవై భవంబుండినా యొరులసౌఖ్యముజూచి యోర్వలేరు । రతిదేవినిమించి రమణిగల్గినగాని పరస్త్రీలపైబుద్ధి బాయలేదు । యెల్లసంపదతకు పెలితిలేకుండిన అన్యసంపదలకాశించియుండు । యిట్టిమూశలలో జిక్కి వెర్రిబట్టి భక్తి చేసిన్ను దెలియక భ్రష్టులైరి ॥ ధరను ॥ ౮౪ ॥

పరమభక్తులయందు పరగగోవులయందు ధర్మశాస్త్రములందు దుర్దైవమందు । శాంతచిత్తులయందు సన్మునీంద్రులయందు ధర్మార్థములతల్లిదండ్రులందు । పతివ్రతాంగనలందుబ్రహ్మవేత్తలయందు సత్యశీలులందు సద్గురునియందు । తిరుమంత్రమూర్తులందు కంబులందున విముఖులై దూషించు పేస్తితుండు వాడె చెడుగ దావ్యష్టు ... ॥ ధ

రక్షించవేనన్ను రక్షితామురబృంద పాలించవేనన్ను పరమపురుష । దయజూడవేనన్ను దశరధవరపుత్రి కరుణించవేనన్ను కమలనేత్రి । కృపజూడవేనన్ను ... భాగ్యమీయవె వేగబ్రహ్మజనక । శిగలియ్యవేవేగ శ్రీ... కాపరములియ్యవె వే... వేద్య । దాశరథుమతల్లిదండ్రియు దైవమీవె వేరెనాదిక్కు... దయ్య విమలచరితా ॥ధరను॥ ౮౬॥

నిరతంబునిన్ను నే వర్ణింపనావంతు నిజముగారక్షించనీదివంతు । బుద్ధిహీనుడనని బలుకుటనావంతు భువనరక్షకబ్రోవ నీది

పంతు।కపటాత్ముఁడనునన్ను గాపుమనినావంతు కామితార్థములి వ్వనీదివంతు । పాపాత్ముఁడనునిన్ను పతిఘుంచనావంతు పరమపు ణ్యుని జేయనీదివంతు।భక్తజనపోషయనిపిలువనాదివంతు । భవ భయంబులు నెడబాపనీదివంతు ॥ ధరను ॥ ౮౭ ॥

నాయనా నాతండ్రి సర్వేశింహాగోవిందయినకులాంబుధిచంద్ర యిందువదన । రక్షించురక్షించురామభూపాలకా దయజూడు ద యజూడు దంతివరద । మెరుగక జేసితి యెన్నెన్నో పాపముల్ వ్య ర్థుడనైతినా వెరపుమాన్పు । నీభక్తజనులలో నేడుమీవాకడని జేర్చి రక్షించుమి శేషశయన । పరమపదమిచ్చికృపనేలు బ్రహ్మజన క । దురితములుదూరముగ జేయుదోషహరణ ॥ధరను॥ ౮౮॥

భక్తితో మీపాద భజన జేసెదనంటె నిమిషమయినను మన సునిలుపలేను । గోవిందనీకీర్తిఁ గొనియాడు దామంటె జపతపోవ్ర తములుజరుపలేను । సకలయాత్రలచే సార్థకము నొందెదనంటె కష్టమోర్వగలేను కమలనయన । వాంఛతో నీదాసవరులగోల చెడనంటె అణుమాత్ర మోర్పుగుణమంతులేదు । చపలచిత్తుని హీనుని చెనటినైతి । సద్గుణములేదు నాయందు సార్వభౌమా॥ ధ॥

మేలుగా నీనామమంత్రసుధారసము నయముగా నాజిహ్వ నమరవ్రాసి । సర్వకాలమునిన్ను స్మరణ జేసినయట్లు చిత్తంబునీ యందుచిక్కుపరచి । పుణ్యమబ్బినయట్లు పూజితునిగా జేసి అ న్యాయకర్మముల్ అణచివేసి । రవికోటితేజమై రాణించునగు మోము దర్శనమిచ్చినీదయనుజూపి । ఆపదలన్నియుం గ్రందు అ ణచివేసి।జయముసిద్ధించిరక్షించు జగద్రక్ష ॥ధరను॥ ౯౦।

ఎరిగినబహుమేలు యెరుగకుండినమేలు యెరిగి యెరుగని
మూఢకేవముదెల్పు । గురుకులవాసంబు గురుతుతెలియనివాడు
పొలముమధ్యనునిడిన ప్రతిమసమము । పుష్పమునగల మధువు
పీల్చితాగును తేటి తొండచిగురులుకొరికి తెంచిచంపు । అనుభ
వరబెరుగని అజ్ఞానియటువలెఫలమునందక చెడిపతితుడగును । యి
ట్టిదుర్మార్గు లిలయందు హెచ్చిచచ్చి । బుట్టుచుందురుజిక్కిబలు
యోనులందు ॥ ధరను ॥ ౯౧ ॥

పసగలపన్నీరు పందులకేటికి మురికిపంకమునోలనుమునుగుగా
ని । చెరుకుపానకమురుచి శునకములకేటికి చెప్పదినుటకుబుద్ధి చె
లగుగాని । పాలుపానముచేయ పిసునులకేటికి దుర్గంధరక్తంబు
ద్రాగుగాని । కస్తూరితిలుకంబు ఖరమునకేటికి పెంటబూడిద
లోనుపొర్లుగాని । పరమమంత్రింబు ద్విపాదపశువుకేల । హరినిభజ
యించు పరమభక్తులకుగాని ॥ ధరను ॥ ౯౨॥

సర్వాత్మలందున సర్వేశుడుండగ కులములెంచెదరుగుణహీ
నులెల్లా । భగవంతుడెవ్వనో పరికింపతా నెవడో శోధించియెరుగని
శుంఠలెల్లా । పరులనిందలకునై పరుగులెత్తెడివారు జ్ఞానులెట్లగు
ను యజ్ఞానులెల్లా । యోనిసంభూతులై వెలయు కులములుగాక వే
రెకులములుగలవె వసుధలోన । తెలిసియీనీచవాదముల్ త్రో
క్కివేసి । సతతమునుమిమ్ము స్మరియించ సార్థకంబు ॥ ధ ॥ ౯౩

సర్వభూతంబులకెల్ల స్వామియొక్కడేయుండు శృంగారముల
కు సువర్ణమొకటె । తనువులకెల్లను తగుజీవమొక్కటే వస్త్రవ
ర్ణనకెల్లనస్త్రమొకటే । పడతులుపురుషులు పరికింపరెండైన జన్మ

కారణములుజగతినొకటే । పశులరంగుల కెల్ల పాడియొక్కటెగ
దా దిశలన్నిటికెల్ల దేశ మొకటె। దివ్యము గతిన్ను దెలసిన ధీవ
రుండు । నెందుజూచిన నొక్కడై వెలుగుచుండు ॥ధరను॥ ౯౭॥
బ్రాహ్మణులమని యెరు బహువిధ్రవిగేరు బ్రహ్మమన నేట్టిదో
బలుక లేరు। సాధులమని యెరుచాలగామురిశేరు సాధులకుణమి
ట్లోసలుప లేరు । నీతిమంతులమనుచు నీతులు జెప్పేరు తమనీతినిజ
ముగానిలుప లేరు। పెద్దలమనుచుపెడవాదంబులాడేరు పెద్దలస
ద్బుద్ధి బడయ లేరు ।ధన్యులము మేముయనుచు ధరగర్వములను।
నిన్ను దెలియక నీచులై నష్టమొందు ॥ ధరను॥ ౯౮॥
హరిదాసులను జూచిహాస్యమాడిన కీడు గృష్ణుని స్నేహంబు
దొడ్డకీడు । తల్లిదండ్రులయాజ్ఞ దప్పినడచిన కీడు పరులభామల
మీద భ్రమయు కీడు। అర్థులవిత్తంబులపహరించినకీడు జారచో
రులతో డజనుటకీడు । పెద్దలుబోధించు పజ్ఞదప్పినకీడు కవులతో
వైరంబుగొనిన కీడు । గురుని తిరస్కారమాడిన ఘోరకీడు । హరి
స్మరణ లేని అల్ప జన్మములుకీడు ॥ ధరను॥౯౯ ॥
బొందిలో యీప్రాణి పొందుగానుండిన చుట్టాలు స్నేహితు
లుసతులుసుతులు । తనువునిడిచిప్రాణి తల్లిపోయిన వెనుక శవ
మనితన చెంత జేర రెవరు। దాచుకొన్న ధనము ధరనుదొంగలుపా
లు ప్రాకారసౌధముల్ప్రజలపాలు, వ్యభిచారిసతియైన విటపురు
షులకుపాలు కాయంబుకుక్కనక్కలకుపాలు।చాలునీజన్మమును
కారజాలమెల్ల । నిన్ను భజియించి జేరెద నీపదంబు ॥ ధరను ॥౧౦౦॥
సర్వంబునీవని స్మరణ జేయుచునున్న వరము లివ్వ వేవేగహరి
జాతో।ముద్దుమోమిటుజూపి ముచ్చటలాడుమి జాగు సేయకుము

య్యచక్రహస్తా। అండజవాహనా ఆదినారాయణా పాలకడలిశయ
నపరమపురుషా। మత్స్యావతారమైనమాయరాక్షసుడైన సోమ
కానుదధ్యంచి చోద్యముగను। చదువులను దెచ్చి బ్రహ్మకుసమ్మ
తమున। యిచ్చిరక్షించినట్టి శ్రీయిందిరేశా ॥ధరను॥ ౯౮॥

జలజసంభవనుతా జయభక్తమందార విమలచారిత్రయోవి
ష్ణుమూర్తి। దేవదానవులుమందరగిరి కవ్వముగ క్షీరాబ్ధియందు
న జేర్చిదరువ। కుధరంబుక్రిందను కూర్మరూపముదాల్చి కొండ
మూపుననెత్తి కొరతలేక। సురలకానందంబు సూటిగాగల్పించి
రాక్షసానీకంబు రట్టుపరచి। నట్టినీమహానియమంబులెన్నవశమా।
శ్రితజనార్చిత శ్రీరామసింధుశయన ॥ధరను॥ ౯౯॥

అవనిచాపగట్టి అబ్ధిమునిగెడివేళ మునిజనంబుల మొరాలిం
చినావు। వరహారూపముదాల్చి వంటికొమ్మున భూమిధరియించి
దైత్యునిగునిమినావు। చాపవలెనుభూమిసవరించిప్రాణులకరుణ
తోరక్షించిగాచినావు। నీమహామహిమలునిగమంబులేగాని బ్రస్తు
తించుటకునాబ్రహ్మతరమె। సాధుజనపోష శ్రీరామసత్యఘోష।
శాంతగుణశాలివనమాలి శ్రితులపాలి ॥ధరను॥ ౧౦౦॥

ప్రహ్లాదభక్తునిప్రజ్ఞతో రక్షించ నారాయణానీవు నరుగువేళ।
నరసింహరూపంబు నరయజగములుబెగడ మింటనంటెడు శిఖల్
మిగులబ్రాగల।స్తంభంబుబగలగసురలుతల్లడమందబగతులహృద
యముల్ బ్రద్దలవగ। దితిసుతునటుబట్టి ధీరతతిమగోళ్లచీల్చిరక్త
ముదాగ్రిగిచిత్రవధయు। జేయవేతొల్లి పరమాత్మ జయముమీర।
యెంతదయనీకు భక్తులయేలుకొనగ ॥ధరను॥ ౧౦౧॥

బ్రాహ్మణరూపమై బలిచక్రవర్తిని దానమిమ్మంటివే ధరణి గోరి। కొలతిమూడడుగులు కోరినంతనెయిచ్చి ధారంబోయఁడని కుదైత్యవరుఁడు। ఆకాశమొకయడుగు యవనియొకయడుగుగా కొలచి మూడవయడుగు కొరతపఱచి। శిరసుపైనాయడుగు చిత్రంబుగాఁజేర్చి త్రొక్కితివేర పాతాళమునకును। వామనావతారని న్నువర్ణింపతరమా। చిత్రముగాగ దాని చరిత్రంబులెల్లా ॥ధ॥ ౧౦౨

వార్ధకెక్కినయట్టి వరకార్తవీర్యుని పరిభవింపనసాధ్యమట్టె వసుధలోన। భార్గవరాముఁడై ప్రబలిక్షత్రియకులము లిరువదొక్క మారులు వెదకి వెదకి। రణమున సాధించి రాజించుసత్కీర్తి ప్రబల జేసితివయ్య ప్రజ్ఞతోడ। భూరిసత్కృపశాలి భువనరక్షకనిన్ను భజనజేసెదనయ్య భక్తితోడ। నీకృపాకటాక్షంబుంచి నేర్పుతోడ కోరికలనెల్ల సమకూర్చి కొదువదీర్చు ॥ధరను॥ ౧౦౩॥

కౌసల్యసుతుఁడవై ఘనవిద్యలనునేర్చి కౌశికయాగం బుగాచి। శివునివిల్విరచి యాసీతను పెండ్లాడి అసురాధిపతులకా నందమొసగి। రావణకుంభకర్ణులవధియించి విభీషణుని రాజ్య విభుని జేసి। వరపుష్పకము నెక్కి వాంఛతో నయోధ్యపట్టణాధిపు డవై ప్రబలినావు। పరమకల్యాణనామ సుధాకరంధామా। చారుగుణధామ శ్రీరామశత్రుభీమా ॥ధరను॥ ౧౦౪॥

ద్వారకాపురమందు దేవకీగర్భాన వాసుదేవుండవై వన్నెకెక్కి। దుష్టభ్రాతకిబట్టి దునుమాడియటుమీద మామకంసునిశిర సుమడియ జేసి। పంచపాండవులకు పరమసఖుండవై ద్రౌపది కవమానదశను బాపి। గోపాలబాలురగూడి యావులమేపి గోపికా

స్త్రీలకుకూర్మిజూపి । నేలినావయ్యాజగములునేర్పుతోడ। మం
గళాకారశతకోటిమార తేజ ॥ధరను॥ ౧౦౫॥

బౌద్ధావతారమై భండనమొనరించితిపురదైత్యులద్రుంచి తే
జమలరమదముతో బుధవరులమదికిఆనందంబుగావించిశిరులచే
గారవించి । తారకనామమహాత్మ్యలున్నించి । విధితకర్మము
లెల్ల వెడలగొట్టి । సారెకునీ పాదస్మరణనాజింహ్వతో బలికించి
శుభములు భద్రపరచి । ఫలముదాసునికిప్పించు పద్మనయన ।
చలముచాలించిమన్నించుశత్రుభంగా ॥ధరను॥ ౧౦౬॥

కలికావతారమై ఖడ్గధారలచేత ఖలులబరిమార్చ వేఖ్యాతి
మీర । యిలలోను దశరూపములు యింపుతో దాల్చి దుష్టుల నె
ల్లదునుమాడి నావు । నీకథావర్ణన నిర్మలాత్ము లెగానిపాపాత్ము
లకునెల్లఃట్టుబకునె, నారాయణానిన్ను నయముగా నుతియించి
భక్తి చేయుటకునాబ్రహ్మతరమె । నీవైదైవంబునిక్కంబునిగమ
వంద్యా । వేడితిననినె వేవేగవరములిమ్ము ॥ధరను॥ ౧౦౭॥

(శ్రీ)కంటావంశాబ్ధిచంద్రుడా అశిరయాన్వయునకు (శ్రీ) మెల్ల
మాంబకెలమి । పుత్రుడనై బుట్టి ప్రియముతో సద్గురుచరణామృ
తజలముశిరముగోలి । అప్పలదాసుడయనగ వాల్మీకికులజనితు
డై నీకృపను జగతిలోన । పలికితినీసీసపద్యఫణితినినోట పదము
లోపములున్న పరమభక్త । గణములెల్లరునామీదకరుణయుంచ।
దిద్దిదీర్చగవలెనీవు దివ్యపురుషా ॥ధరను॥ ౧౦౮॥

మహిలోనుయీశతక మెల్లసాంతముగాను చదివివినినయట్టిస
జ్జనులకు । పాపంబులునుతొలగి పరమపదమబ్బును ఆయురారో
గ్యఅర్థములుగల్గు । పుత్రసంతతిగల్గుపుణ్యంబు చేకూరు పీడలు వె

డలి పరిశాంతినొందు । దుస్వప్నములుదొలగు దుఃనాశనమగు
మోదాత్ములై జెందు మోక్షపదవి । మంగళంబులుచేకూరుమ
హిమశోడ । సకలసంతోషకీర్తి సంప్రాప్తమగును ॥ధ॥ ౧౦౯

మంగళంశతకోటి మన్మథాకారునకు మంగళం లక్ష్మీమనో
హరునకు । మంగళందశకంఠ మదవిదూరునకు జయ మంగళం
భక్తహృన్మందిరునకు। మంగళంగోపాలమాధవాచ్యుతజయమం
గళం రవికులమానితునకు । మంగళం మత్స్యకచ్ఛపవరహానరసిం
హ మంగళంపరశరశు రాములకును । మంగళంజయ బౌద్ధకలికావ
తార । మంగళంనిత్యమంగళం మంగళంబు ॥ధరను॥ ౧౧౦॥

అవనిమోక్షానందఆర్యులబోధచే విశ్వనాధపదూత వినుతి
కెక్కె । వారికిశిష్యులై వర వేంకటార్యులు బ్రహ్మవిద్యభివృ
ద్ధిప్రబలజేసె । శ్రీవేంకటాచార్యశిష్యమండలములో యడ్ల రా
మార్యులు యశమునొందె। శ్రీయడ్ల రామార్య శిష్యుండనైదీ
నిరచియించినాడను రమ్యముగను। చంద్రతారార్క గగనముల్
క్షితియునెంత । వరకువర్ధిల్లు నందాక వెలుగజేయు । ధరను
శ్రీకంటాఅప్పలదాసపోష । శరణుశ్రీరామ రేచర్లపురనివాస.

రేచర్లపుర శ్రీరామశతకము సంపూర్ణము.

30-12-1912

ప్రకటన

ఈక్రింద వివరించియుండు గ్రంథములు కావలయువారు గో[illegible] జిల్లా కాకినాడ రామకృష్ణాచార్యపేటలో నున్న పరమహంస మందిరములో నుండు యడ్ల రామదాసుగారి పేరగాని, కాకినాడ రేచర్లపేట శ్రీరామాలయముయొద్ద కంటా అప్పలదాసు పేరగాని వ్రాసినయెడ పంపబడును.

1.	రేచర్లపుర శ్రీరామశతకము కంటా అప్పలదాసు విరచితము	0-2-0
2.	సుజ్ఞానబోధిని. ,,	0-5-0

యడ్ల రామదాసు విరచితగ్రంథములు.

3.	స్వస్వరూపజ్ఞానసూర్యోదయమను తత్వకీర్తన వచనకావ్యమోక్షగ్రంథము.	0-12-0
4.	సుజ్ఞానచంద్రిక యను యడ్లరామదాసుచరిత్రము	0-5-0
5.	గురుబోధామృతమును, యడ్ల రామ[illegible]	0-5-0
6.	దాసపోషశతకము యడ్ల రా[illegible]ని విరచితము	0-1-0
7.	విత్తనాల కొండ[illegible]దాసుచే రచియింపబడిన నానారత్న[illegible]జ్ఞానసుదర్శనము	0-6-0

12 ప్రతులు ఒక్కసారిగా కొను వారికొకప్రతి యుచితముగా నియ్యబడును. పోస్టేజి కొనువారే వహించవలెను.

కైవల్య శ్రీ రామ సందేశము

13603